# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

సెప్టెంబర్ - 2018 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


## మన దేశాన్ని మనమే కాపాడాలి

ఒక స్త్రీ చాలా పేద స్థితిని తాను అనుభవిస్తుంది. దేవునియొక్క మహా కృపనుబట్టి ఆమె ఆ దేశాన్ని ఏలుబడి చేస్తున్న రాజుకు భార్యగా మారింది. ఈ పేదస్త్రీ ఒక ధనవంతునికి భార్య కావడమే చాలా అదృష్టం. లేదా ఒక సైన్యాధిపతికి భార్య మారడమే అదృష్టం. లేదా ప్రభుత్వములో ఒక ఉన్నతమైన ఉద్యోగం చేస్తున్న వ్యక్తికి భార్యగా కావడమే చాలా అదృష్టం. కాని ఈ స్త్రీ నేరుగా మహారాజుకే భార్యగా మారింది. ఒంటరి బ్రతుకు బ్రతుకుతున్న ఆమె తనకలలో కూడా ఊహించనిది తన జీవితములో జరిగింది. ఆమె పేరే పరిశుద్ధగ్రంథములో ఎస్తేరు అని వ్రాయబడి వుంది. ఇంత మధురమైన ఉన్నతమైన స్థితికి దేవుడు ఎస్తేరును హెచ్చించాడు, ఘనపరిచాడు. అయితే తాను రాణి అయిన తరువాత వచ్చిన చట్టం ఏమిటంటే యూదులందరూ కూడా చంపబడాలి అనే ఆజ్ఞ బయలుదేరింది. ఇలా జరుగుటకు ప్రధాన కారణమేమిటంటే యూదులకు ఒక శత్రువు ఉన్నాడు. అతనిపేరు హామాను అని పరిశుద్ధ గ్రంథములో చదువుతాము. ఆవ్యక్తికి యూదులంటే ఇష్టంలేదు. ఎందుకంటే వారు పైనున్న దేవునికి తప్ప ఎవరికి తలవంచేవారు కాదు. ఈరోజు

కూడా ప్రభువును నమ్ముకున్న మనమంటే చాలామందికి ఇష్టం ఉండదు. ఆ దినాలలో యూదులంటే కూడా హామానుకు పడదు. హామాను ఏమి చేసాడంటే యూదులందరిని చంపాలని కల్పిత మాటలన్నిచెప్పి, రాజు చేత ఒక చట్టాన్ని తయారు చేసాడు. ఫలానిరోజు ఫలాని సమయానికి యూదులందరు చంపబడాలనే ఒక శాసనం రాజు ద్వారా పుట్టించాడు. ఒక్కరు కారు ఇద్దరు కాదు యూదా వంశం అంతా చిన్నలు, యవనస్తులు, వృద్దులు, పురుషులు, స్త్రీలు మొత్తం యూధులందరు నాశనం కావాలి. ఇది మామూలు ఆజ్ఞ కాదు. చాలా కఠినమైన ఆజ్ఞ.

ఆ సమయములో ఎస్తేరు రాణీకి ఈ విషయం మొర్దెకై ద్వారా తెలిసింది. మొర్దెకై ఎస్తేరుతో ఇలా సెలవిస్తున్నాడు- ఈరోజు మన ప్రజలందరికి కష్టం వచ్చింది. యూదులందరు సంహరించబడాలి, చంపబడాలి అనే రాజాజ్ఞ బయలుదేరింది. కాబట్టి భయంకరమైన పరిస్థితి మనకు ఆవరించింది. మరి ఈ సమయములో రాజు దగ్గరికి వెళ్ళి మనగురించి, మన ప్రజలను గురించి నీవు మాట్లాడాలి అని అన్నాడు. అందుకామె- రాజు పిలిస్తే కాని రాజు దగ్గరికి వెళ్ళడానికి వీలు లేదు. పిలువకుండా భార్యవెళ్ళినా, ఎవరు వెళ్ళినా వారి తల నరికివేస్తారు ఇది ఇక్కడ వున్న చట్టము. ప్రజలందరూ కూడా ఆ చట్టమునే అనుసరిస్తున్నారు. కాబట్టి రాజు పిలువకుండా నేను వెళ్ళడానికి వీలులేదు. పరిస్థితి ఇలా ఉంది ఏమి చేయాలి? నేను వెళ్ళలేని పరిస్థితిలో ఉన్నాను అని అతనితో చెప్పగా అందుకు మొర్దెకై నీవు ఈరోజు రాణీగా అయ్యావంటే ఈ బాధనుండి యూదా జాతిని విడిపించడానికి దేవుడు ముందుగా నిన్ను రాణీగా చేసాడేమో! కాబట్టి నీవు తప్పక రాజు దగ్గరకు వెళ్ళి మాట్లాడాలి అని మొర్దెకై చెప్పాడు. రాజు పిలువలేదు, పిలువకపోయిన వెళ్ళడం చావును కొని తెచ్చుకోవడమే! ఇప్పుడు ఏమిచేయాలో అర్థంకాని పరిస్థితిలో మొర్దెకైకి వర్తమానం పంపింది. మీరు నాకోసం అన్నపానములు పుచ్చుకోకుండా మూడుదినములు ఉపవాసం చేయండి. నేనును నా చెలికత్తెలును ఉపవాసం

ఉండి, ప్రార్థన ముగించుకొని రాజుదగ్గరకు వెళ్తాను. యూదా ప్రజలందరు కూడా కాపాడబడులాగున రాజుకు విజ్ఞాపణ చేసుకుంటాను. అని చెప్పి ఉపవాసం ఉండడం ప్రారంభించింది.

ఇలా మూడు దినములు తాను మరియు తన చెలికత్తెలును ఉపవాసం ఉండి, మూడవదినము ప్రార్థన ముగించి ఎస్తేరు రాజు దగ్గరకు బయలు దేరింది. రాజు పిలిస్తేనే అక్కడికి వెళ్ళాలి కాని పిలువకుండానే వెళ్ళింది. పిలువకుండా వెళ్ళితే రాజు చంపేస్తాడు. ఎవరు వచ్చినా మంత్రి వచ్చినా, సైన్యాధిపతివచ్చినా, అంతే సంగతి. పిలుస్తేనే రావాలి. రాజు పిలువలేదు కాని ఎస్తేరు రాజు అంతపురములో ద్వారం దగ్గర నిలబడింది. తనకు ఏమౌతుందో తెలియని పరిస్థితి. ప్రాణాలకు తెగించి రాజు ఎదుటికి వెళ్ళింది. కాని దేవుడు మాత్రం రాజు మనస్సును మార్చి ఎస్తేరునందు దయ కలుగులాగున చేసాడు. రాజుకు ఎస్తేరు మీద దయపుట్టి తన దగ్గర ఉన్న బంగారు దండమును ఆమెవైపు చూపించి, రాణీయైన ఎస్తేరును లోపలికి రమ్మని అన్నాడు. అప్పుడు రాజు - రాణియైన ఎస్తేరు నీకు ఏమి కావాలి? నీ కోరిక ఏమిటి? నీవు అడిగితే ఈ రాజ్యమంతటిలో సగం రాజ్యమైన నీకు ఇస్తాను అని అన్నాడు. అప్పుడు ఎస్తేరు రాణి తొందరపడి ఏమి అడగక, ఏమి జరిగిందో విషయం చెప్పక, అయ్యా! నేను ఒక విందును ఏర్పాటు చేస్తున్నాను ఆ విందులో పాల్గొనడానికి మీరు మీ దగ్గర మంత్రిగా ఉన్న హామాను ఇద్దరు కూడా ఈ విందుకు రావాలి ఇదే నా కోరిక అని చెప్పగానే, రాజు ఆశ్చర్యపోయాడు. రాజ్యమడగడం లేదు, బంగారం అడగడం లేదు, పేరుప్రఖ్యాతలు అడగడంలేదు ఏమి అడగకుండా భోజనానికి రమ్మని అడిగిందని మరుసటి దినమున రాజు హామాను ఇద్దరు ఎస్తేరు యొక్క అంతపురానికి వెళ్ళి భోజనానికి కూర్చున్నారు. ఈ ఎస్తేరుయొక్క ఇంటికి వెళ్ళడానికి ముందుగా ఒక అద్భుతం జరిగింది.

ప్రధానమంత్రియైన హామాను యూదులను చంపడానికి రాజాజ్ఞను

సృష్టించి, రాజుకు లేనిపోని మాటలను చెప్పి యూదాప్రజలందరిని నాశనం చేయాలని కంకనం కట్టాడు. హామానుకు మొర్దెకై అంటే ఇష్టంలేదు. మొర్దెకై యూదుడు హామాను అన్యుడు.

యూదులు ఎవ్వరికి తలవంచి నమ్కరించరు. దేవునిదగ్గర మాత్రమే తలదించుతారు. అంత రోషముకలిగినవారు యూదులు. క్రమముగా ఉంటారు. భక్తిలో, మాటలో, క్రమములో తేడా రానివ్వరు అన్ని కూడా క్రమముగా పాటిస్తారు. పద్దతి దాటరు, ఒకవేల దాటారంటే ఊరుకోరు. అందుకే ఈ భూమి ఆకాశాన్ని సృష్టించిన దేవుడు నేను ఇశ్రాయేలీయుల దేవుడనని అని అనిపించుకున్నాడు. ఇశ్రాయేలీయుడు చాలా రోషముకలిగినవాడు, పరిశుద్ధత కలిగిన వాడు, వైరాగ్యం కలిగినవాడు, మంట కలిగినవాడు, మాటఇచ్చి తప్పువాడుకాదు. ఇశ్రాయేలులో మంత్రంలేదు, శకునంలేదు, విగ్రహారాధన లేదు. ఇశ్రాయేలీయునికి సాటియైనవాడు ఎవరురాడు. కారణం ఏమిటంటే ఇశ్రాయేలుయొక్క పద్దతులేకాని, ఆచారాలేకాని, నిష్టలే కాని, భక్తియేకాని అంతాకూడా వైరాగ్యముతో కూడినదై వుంటుంది.

మేము యెరూషలేము పట్టణానికి వెళ్ళినప్పుడు ఇద్దరు పోలీసులు ఆడవారిని చూసాము. వారివయస్సు ఇంచుమించు 20 సం॥ లు ఉండవచ్చు! విలువైన తుపాకులు వారిదగ్గర ఉన్నాయి. వారు ఎయిర్‌పోర్ట్‌లో రూందగ్గర చెకింగ్ చేస్తున్నారు. నాకంటే ముందుగా ఒక పాస్టరుగారి బ్యాగు చెకింగ్ చేస్తున్నారు. ఆ ఇద్దరు ఆడపిల్లలు అణువణువున బ్యాగ్ అంతా చెక్ చేసారు తరువాత వదిలిపెట్టారు. వారికి మళ్ళి డౌట్‌వచ్చి మళ్ళి చెక్ చేసారు. మరొకచోట పాస్‌పోర్టులో పేరు స్పెల్లింగ్‌మిస్టేక్ జరిగింది. ఈజిప్టునుండి యెరూషలేం వెళ్ళుట , దాని వివరణ కొరకు 3,4 గం॥లు ఆపేసారు. అంటే వారి దేశాన్ని కాపాడుకునే భద్రతా విషయములో అంత పట్టుకలిగినవారిగా ఉన్నారు. ఎక్కడ కూడ మా దేశములో మాకు తెలియకుండా ఏ వస్తువు రావడానికి వీలు లేదు. అంటే వారి

జాగ్రత్త విషయములోకాని, యుద్ద విషయములో కాని, వారి ఉద్యోగ విషయములో గాని భక్తి విషయములో కాని చాలా క్రమశిక్షణ కలిగిన వారు. అందుకే ఆయన ఎవరికి పడితే వారికి దేవుడని అనిపించుకోలేదు. అందుకే ఆయన ఇశ్రాయేలు దేవుడనని అనిపించుకోడానికి ఆయన సిగ్గుపడలేదు.

రాజు గుమ్మము దగ్గర మొర్దెకై ఉన్నాడు. మంత్రిరాగానే అందరులేచి నమస్కారం చేసారు. కాని మోర్ధెకై మంత్రిరాగానే నమస్కారం చేయకపోవడం మంత్రి చూసాడు. ఇతను యూదుడు. యూదుడు దేవునికితప్ప మరెవనికి తలవంచడు. అతని తల దించునట్లుగా నేను చేస్తానని హామాను తనమనస్సులో కపటంగా ఆలోచించి, ఇంటికి వెళ్ళి సభను ఏర్పాటుచేసాడు. అందులో ఉన్నవారందరు త్రాగుతూ సంతోషిస్తున్నారు. అంతలో హామాను నాకు సంతోషం ఉందికాని ఒకదు:ఖం కూడా ఉన్నదని వారితో మాట్లాడుతూ రాజు నాకు చాలా ఘనత ఇచ్చాడు కాని ఒకవ్యక్తి నాకు నమస్కరించలేదు, అతను జ్ఞాపకంవచ్చినప్పుడెల్లా వాడు బ్రతికియున్నంతకాలం నా మంత్రిపదవికి విలువలేనట్లుగానే నేను భావిస్తున్నాను అని సభలో తెలిపాడు. అందుకువారు ఈవిధంగా సలహా ఇచ్చారు. నీవు రాజుదగ్గరకు వెళ్ళి అతన్ని ఉరితీయడానికి సెలవు తీసుకో అని తన భార్యా, స్నేహితులు సలహానిచ్చారు. రాజు మొర్దెకైని ఉరితీయుమని చెప్తాడనే ఆలోచనతో మంత్రియైన హామాను తన ఇంటివద్ద మొర్దెకైని ఉరితీయుటకు ఉరికంభమును సిద్ధంచేసి రాజుదగ్గరకు వెళ్ళాడు.

ప్రతిరోజు రాత్రి రాజు సాధారణంగానే నిద్రపోయేవాడు కాని ఆరోజు ఏమైందోకాని ఆ రాత్రే రాజుకు నిద్రపట్టడంలేదు. అప్పుడు రాజు నిద్రరావడంలేదు రాజ్యసమాచార గ్రంథాన్ని తీసుకొని, దానిని చదవమని ఆజ్ఞాపించాడు. ఏరోజు ఎవరు ఏమి చేసారో అంతా చదువుతుండగా ఒకరోజు మొర్దెకై చేసినకార్యము గురించి వ్రాయబడివుంది. అదేమనగా రాజునుచంపుటకు రాజుదగ్గరఉన్న ఇద్దరు నపుంసకులు రాజును చంపే ప్రయత్నము చేస్తుండగా, మొర్దెకై

రాజనగరులో ఉన్నవారికి ఈ సమాచారాన్ని అందించగా, దానిని విచారించగా అది నిజమని ఋజువయ్యింది. ఇద్దరు నపుంసకులు ఉరితీయబడ్డారు అనే విషయాన్ని చదివాడు. రాజు దానిని విని నా ప్రాణాన్ని కాపాడడానికి సమాచారాన్ని అందించిన మొర్దెకై ఏమైనా బహుమానం అతనికి ఇచ్చారా? అని రాజు అడిగాడు. అప్పుడు చదివినవాడు ఇవ్వలేదని తెలిపాడు.

హామానైతే మొర్దెకైని చంపాలని ఉరికంభమును సిద్ధంచేసాడు. ఉరికంబం మీద మొర్దెకైని ఉరితీయాలని రాజుసెలవు కోసం బయట ఆవరణంలో నిలబడ్డాడు. ప్రతిరోజు సమయానికి నిద్రపోయేరాజు ఆరోజు ఎందుకు నిద్రపోవడంలేదు? మొర్దెకైని చంపాలని హామాను ప్రయత్నాలుచేస్తున్నాడు గనుక దేవుడు రాజుకు నిద్రలేకుండా చేసి, మొర్దెకై గురించి రాజ్యసమాచార గ్రంథంలో వ్రాయబడిన విషయాలు రాజుకు తెలిసే విధంగా చేసి, రాజుకు అతడు నాప్రాణాన్ని కాపాడాడు, అతనికి ఏదైనా బహుమానం ఇవ్వాలని ప్రేరేపణను కలుగజేస్తున్నాడు. మొర్దెకైని అదే రాత్రి చంపడానికి హామాను వచ్చాడు. అదే రాత్రి మొర్దెకైని కాపాడడానికి దేవుడు దిగివచ్చి రాజుకు నిద్ర పట్టకుండా చేసాడు.

అంతలో ఆవరణంలో ఉన్న మంత్రిని రాజుపిలిపించాడు. రాజును ఘనపరిచేవానిని ఏవిధంగా ఘనపరచాలి? రాజును సన్మానించి, రాజుకొరకు గొప్పపనులు చేసేవారిని ఏవిధంగా ఘనపరచాలి? అని రాజు అడిగినప్పుడు హామాను తనలోతాను రాజు నన్నుగాకా ఇక ఎవరిని ఘనపరుస్తాడు? అని అనుకున్నాడు. హామాను రాజుతో అంటున్నారు.

**రాజు ఘనపరచనపేక్షించువానికి చేయతగినదేమనగా రాజు ధరించుకొను రాజవస్త్ర ములను రాజు ఎక్కు గుఱ్ఱము ను రాజు తన తలమీద ఉంచుకొను రాజ కిరీటమును ఒకడు తీసికొని రాగా ఘనులైన రాజుయొక్క అధిపతులలో ఒకడు ఆ వస్త్రములను ఆ గుఱ్ఱమును పట్టుకొని రాజు ఘనపరచనపేక్షించువానికి ఈ ప్రకారముగా చేయతగునని అతని ముందర చాటింపవలెను. అందుకు రాజు నీవు చెప్పిన ప్రకారమే శీఘ్రముగా ఆ వస్త్రములను ఆ గుఱ్ఱమును తీసికొని, రాజు గుమ్మమునొద్ద**

**కూర్చునియున్న యూదుడైన మొర్దెకైకి ఆలాగుననే చేయుము. ఎస్తేరు 6:1**

రాజువేసుకునే వస్త్రాలు, రాజు ఎక్కే గుఱ్ఱం, రాజుకిరీటం మొర్దెకైకి ధరించి గుఱ్ఱంమీద ఊరేగించాలని రాజు మంత్రి అయిన హామానుకు తెలిపాడు. ఏ వ్యక్తినైతే హామాను ఉరితీయాలనుకున్నాడో అదేవ్యక్తి మొర్దెకైని దేవుడు ఊరేగించేవిధంగా చేసాడు. మొర్దెకై పక్షమున దేవుడు రాజుకు నిద్రలేకుండా చేసి రాత్రికిరాత్రే అద్భుతం చేసాడు.

చూడండి అప్పటికప్పుడు రాజుకు నిద్రపట్టకుండా చేసి గ్రంథాన్ని తెప్పించి చదివించి, మొర్దెకై పేరు అక్కడ వినిపించి ఇదంతా ఆకాశమందున్న దేవుని ప్రణాలిక ఇంతజాగ్రత్తగా ఆయన తనపిల్లలను చూచుకుంటాడు. ఆయన యందు భయభక్తులు కలిగిన పిల్లలను ఆయనను నమ్మినవారిని గాలికి వదిలిపెట్టడు. ఆయన శ్రమలకు వదిలిపెట్టడు, ఆయన శత్రువులకు అప్పగించడు ఆయన కంటికిరెప్పలా కాపాడుకునే దేవుడు. ఒక మంత్రి తన బిడ్డలను ఉరితీయాలని తప్పుడు ఆలోచన కలిగివున్నప్పుడు దేవుడు దానిని నిరర్ధకంచేసి తనబిడ్డలను ఘనపరచునట్లుగా రాజుకు ఆలోచన ఇస్తున్నాడు మనదేవుడు. అందుకే మనదేవుడు రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు. శత్రువులముందు తన బిడ్డలను దేవుడు ఘనపరిచేవాడు. మోర్దుకైని ఊరేగించాడు. హామాను ఇంటికి వెళ్ళిపోయాడు. ఇంటిలో భార్య, మరియు స్నేహితులతో మాట్లాడుతున్నాడు. ఎందుకు ఇలా జరిగంది? మోర్దుకైని ఉరి తీద్దామని అనుకుంటే ఎందుకు రాజు ఊరేగించుమన్నాడు. వెంటనే తన భార్య, స్నేహితులు అన్నారు అసలు మొర్దెకై ఏ వంశానికి చెందినవాడు? అతను యూదుడని హామాను చెప్పాడు. అతడు యూధుడైతే నిశ్చయముగా అతనిమీద నీకు జయం కలుగదు అని తన భార్య చెప్పింది. చూడండి ఒక అన్యురాలు యూదులకు వ్యతిరేఖముగా మనం ఏమిచేసిన జయం పొందలేము అని సాక్ష్యమిస్తుంది. నిన్ను కూడ ఎవ్వరు ఏమిచేయలేరని అన్యులకు, దయ్యాలకు, శత్రువులకు తెలుసు. మరి నీకెందుకు

అంత భయం. నిన్ను కాపాడువాడు కునుకడు నిద్రపోడు.

ఇశ్రాయేలు దేశం ప్రపంచపటములో చిన్నగా కనిపిస్తుంది. కాని ప్రపంచానికి ఆ దేశమంటే భయం. ఎందుకు భయం? ఇశ్రాయేలును కాపాడువాడు కుజనుకడు నిద్రపోని దేవుడు వారి మధ్యలో సజీవముగా ఉన్నాడు. ఇలాంటి దేవుని ప్రజలకు అద్భుతమైన  జ్ఞానం తెలివి తేటలను దేవుడు వారికిచ్చి వారిని కంటికిరెప్పలా  కాపాడుతున్నాడు.

తరువాత సైనికులు వచ్చి ఎస్తేరు రాణీగారి విందుకు వెళ్లాలని హామానును తీసుకువెళ్లారు. విందుజరుగుతుంది ఎస్తేరు రాణీ ఏడ్చుకుంటూ రాజు కాళ్లమీదపడి అయ్యా నన్ను నా వంశాన్ని చంపాలని ఒక వ్యక్తి కంకణం కట్టుకున్నాడు. వెంటనేరాజు నిన్ను నీ ప్రజలను చంపాలని కంకనం కట్టిన వ్యక్తి ఎవరు అతను? అప్పుడు ఎస్తేరు  ఇదిగో ఈ హామానే నా ప్రజలను చంపాలని కుట్రపన్నాడు. రాజు  కోపముతో ఆవేశముతో బయటకు వెళ్లాడు. అప్పుడు హామాను రాణీకాళ్లమీదపడి నన్ను రక్షించు అని మాట్లాడుతూవుండగానే బయటకు వెళ్లిన రాజు లోపలికివస్తుండగా హామాను రాణీని ఏదో బలవంతం చేస్తున్నట్లుగా రాజుకు కనిపించింది. వెంటనే రాజు నాయెదుటనే రాణీని బలవంతం చేస్తున్నావా? అంతే ప్రక్కనున్న సైనికులు వచ్చి తలకు ముసుగు వేసి అంతలోపే ఒకవ్యక్తివచ్చి అయ్యా హామాను మొర్దెకైని ఉరితీయాలని ఉరికంబం ఒకటి తయారు చేశాడు అని అనగానే, అదే ఉరికంబం మీద ఈ హామానునే ఉరి తీయండి అని చెప్పాడు. హామానును తీసుకువెళ్లి మొర్దెకైని ఉరితీయాలని సిద్ధపరచిన ఉరికంబం మీద హామానునే ఉరి తీసారు.

ఇక్కడ గమనించవలసిన ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే ఎస్తేరు రాణి తన ప్రజల కోసం ఉపవాసం ఉండి రాజును బ్రతిమాలుకొని తన ప్రజలను కాపాడుకున్నది. ఒకవేళ రాణి ఉపవాసం ఉండకపోతే, రాణీ ప్రార్థన చేయకపోతే రాణి ఒకవేళ రాజు దగ్గరకు వెళ్లకపోతే యూదా ప్రజలందరూకూడా సమూలంగా నాశనమై  పోయేవారు.

ఈమాటలు పరిశుద్ధాత్మదేవుడు మీకెందుకు తెలియజేస్తున్నాడంటే! ఎస్తేరురాణి ఎలా తన ప్రజలను కాపాడుకుందో మనంకూడా మన ప్రజలను కాపాడుకోవాలి. మన ప్రజలను మన దేశాన్ని కాపాడుకోవాలి. అది మన బాధ్యత మన కర్తవ్యం ఎస్తేరు రాణి 3 దినాలు ఉపవాసముండి తన వంశాన్ని కాపాడుకున్న రీతిగా ప్రతిరోజు మనం ప్రార్థన చేసి మన దేశాన్ని కాపాడుకోవాలి. ప్రతిరోజు మన పట్టణంకోసం ప్రార్థన చేయాలి. ప్రతిరోజు మన గ్రామాలకోసం ప్రార్థన చేయాలి. నీవు ప్రార్థన చేస్తే వారు తప్పకుండ రక్షణలోనికి వస్తారు. నీవు ప్రార్థనచేయు, తప్పక నీ ఇంటివారు మారతారు. నీ ఊరివారు మారతారు, పట్టణం మారుతుంది, దేశము మారుతుంది. నీవు ప్రార్థన చేయాలి. ఇప్పుడే కాదు ఒక్కరోజే కాదు ప్రతిరోజు ప్రార్థన చేయాలి. విరిగిన హృదయముతో ప్రార్థన చేయండి తప్పకుండా దేవుడు మన ప్రార్థన ఆలకించి దేశానికి రక్షణను ఇస్తాడు. ఇద్దరు ముగ్గురు నా నామమున ఏది అడిగిన ఇస్తానని సెలవిచ్చిన దేవుడు దేశప్రజల రక్షణ అడిగితే తప్పకుండ ఇవ్వడానికి ఆయన సమర్దుడు. అలాంటి భారమైన హృదయం దేవుడు నీకు ఇచ్చునుగాక. మీరు ప్రార్థన చేయండి మనదేశం మారుతుంది, మీరు ప్రార్థన చేయండి దేశములో నానాటికి పెరుగుతున్న శాపం పోతుంది. మనదేశములో ఉన్న మూఢనమ్మకాలు, ఆచారాలు పోతాయి. సాతానుకు బానిసలుగా ఉన్న ప్రజలు యేసయ్యవైపు తిరుగుతారు. నాయకులు మారుతారు, గూండాలు మారుతారు, త్రాగుబోతులు, వ్యభిచారులు, దొంగలు, నరహంతకులు మారుతారు.

నాకు తెలిసిన ఒకవ్యక్తి ఉన్నాడు. అతను పచ్చి నరహంతకుడు. అప్పటికే 15 మందిని చంపినవాడు. జైలులో సువార్త చెప్పడానికి సువార్తికులు వస్తే వారినికూడ కొట్టినవాడు. కాని అద్భుతం ఏమిజరిగిందంటే ఒకరోజు సమాధానములేకుండా అనారోగ్యముతో ఈ ఘోరమైన ఖైది బాధపడుతున్నాడు, అలాంటి సయములో అదేపాస్టరు గారు అనారోగ్యముతో వున్న ఖైది దగ్గరకు

వెళ్లి ప్రార్థన చేసాడు. వెంటనే అతనికి స్వస్థత కలిగింది. అందుకు అతను ఆశ్చర్య పడిపోయాడు, నేను నిన్ను కొట్టాను, తిట్టాను, నీవు మళ్లి నాకోసం ప్రార్థన చేసావు. అంత ప్రేమ గలవాడ మీ దేవుడు? అని అన్నాడు. మీ దేవుని ప్రత్యేకత ఏమిటని అడిగాడు. వెంటనే సువార్తికుడు దేవుని గూర్చి చెప్పడం ప్రారంభించాడు. అతను తన పాతజీవితానికి స్వస్తి చెప్పి, తను చేసిన పాపాలనుబట్టి దేవునిదగ్గర కన్నీరు కార్చి పశ్చాత్తాపపడి, ఒక నూతన వ్యక్తిగా మారాడు. అతనికి జీవిత ఖైదిగా శిక్షపడింది. అద్భుతం ఏమైందంటే ఇతను రక్షింపబడిన తరువాత ప్రభుత్వం ఇతనిమీద శిక్ష తగ్గించి అప్పటికే చాలా సం॥ల నుండి జైలులో ఉన్నాడు గనుక ప్రభుత్వం అతన్ని విడుదల చేసింది. అతను మారిన తరువాత బయటకువచ్చి ఈ రోజు ప్రభువుకు సాక్షిగా జీవిస్తూ, అనేకులను యేసయ్యవైపు త్రిప్పుతూ ఒక మంచి సేవ చేస్తున్నాడు. అతని దేహాన్ని విప్పి చూస్తే అన్ని కత్తిగాట్లే కనిపిస్తాయి.

ఎందుకు మారరండి! తప్పక మారతారు. నీవు ప్రార్థన చేయాలి. ప్రార్థనతో సాధ్యంకానిది ఏదిలేదు. తప్పక దేవుడు ప్రార్థనవింటాడు. మన ప్రార్థన విని సహాయం చేసి ప్రజలను మారుస్తాడు. అలా మన దేశాన్ని మన ప్రాంతాన్ని, మన గ్రామాలను కాపాడుదుము గాకా!

# సేవకుల సదస్సు

## ప్రతి నెల మూడవ సోమవారము

## నిస్సీప్రార్ధనా మందిరము (నిర్మల్) లో జరుగుతుంది

**దైవ సేవకులకు సేవకురాండ్రకు మా ప్రేమపూర్వక ఆహ్వానము**

సమయం : ఉదయం 10 గం॥నుండి మధ్యాహ్నం 2 గం॥ల వరకు

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను ఈ అడ్రస్సుకు పంపగలరు**

M.Jayaraju
SBI-Bank Branch: Nirmal
A/c No: 31665876753 IFSC Code: SBIN0006405

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా
7. స్తోత్రార్పణ

## మా పుస్తక ప్రచురణలు

1. క్రైస్తవ కుటుంబం
2. నిస్సీ వర్తమానాలు
3. బ్రతుకు బ్రతుకుగా మారుట
4. NEW ఆశీర్వదించబడిన గృహము

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. దేవుని ఆత్మను నెమ్మది పరచుట
14. పైకి లేపు వాడు
15. శిక్షీము లోయ 1
16. శిక్షీము లోయ 2
17. యాకోబులో వంకరతనము లేదు
18. యాకోబు
19. బలవంతులుగా మార్చే దేవుడు
20. మీరు దేవుని వ్యవసాయమునైయున్నారు

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీనమనస్సుతో చేసిన ప్రార్ధన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉధ్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం.
మా అడ్రస్ ...

**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal-dist. 504106**
**Phone:08734-240147, 9390011485**

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2017-19
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www.nissiministries.co.in

Email ID: nissi.jayadwajamu@gmail.com

**Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Edited & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6**
**Shastrinagar, Nirmal Dist. Pin: 504 106**

**Printed at: Nissi Printing Press, Shastrinagar, Nirmal**